నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

గురువారం 16 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 16, 2023 | NAGARKURNOOL | పేజీలు PAGES : 12

# 173 మంది రేసులో..

- ముగిసిన నామినేషన్ల పర్వం
- 31 మంది అభ్యర్థుల ఉపసంహరణ
- 12 నియోజకవర్గాల్లో పోటాపోటీ
- కాంగ్రెస్, బీజేపీకి రెబల్స్ బెడద

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. బుధవారం నాటికి 31 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 173 మంది బరిలో నిలిచారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 32 మంది, నాగర్‌కర్నూల్‌లో అత్యధికంగా 77 మంది, నారాయణపేటలో 18 మంది, జోగుళాంబ గద్వాలలో 33 మంది, వనపర్తి జిల్లాలో 13 మంది పోటీలో మిగిలారు. కల్వకుర్తి స్థానం నుంచి అత్యధికంగా 24 మంది పోటీలో ఉండగా.. పేట నుంచి ఏడుగురు మాత్రమే ఉన్నారు. ప్రక్రియ సజావుగా ముగిసిందని ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రకటించారు. ఐదు చోట్ల త్రిముఖ, ఏడు చోట్ల ముఖాముఖి పోరు కొనసాగనున్నది. మహబూబ్‌నగర్, కల్వకుర్తి, నారాయణపేట, మక్తల్ , కొల్లాపూర్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య ట్రయాలింగ్ పోటీ ఉండనుండగా.. మిగతా ఏడు నియోజకవర్గాల్లో నువ్వా.. నేనా అన్న రీతిలో ఉండనున్నది. అయితే ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కారు స్పీడ్‌ను అందుకోలేక మిగతా పార్టీలు వెనుకబడిపోయాయి.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

| నియోజకవర్గం | బరిలో ఉన్న అభ్యర్థులు |
|---|---|
| మహబూబ్‌నగర్ | 15 |
| జడ్చర్ల | 15 |
| దేవరకద్ర | 12 |
| నాగర్‌కర్నూల్ | 15 |
| కల్వకుర్తి | 24 |
| అచ్చంపేట | 14 |
| కొల్లాపూర్ | 14 |
| నారాయణపేట | 07 |
| మక్తల్ | 11 |
| గద్వాల | 20 |
| అలంపూర్ | 13 |
| వనపర్తి | 13 |
| **మొత్తం** | ***173*** |




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్

- ఐదు చోట్ల త్రిముఖ పోరు
- ఏడు చోట్ల ముఖాముఖి
- ఇండిపెండెంట్ అభ్యర్థులను పట్టించుకోలే..
- జడ్చర్ల బరిలో ట్రాన్స్‌జెండర్
- ఇక ప్రచారంపై అభ్యర్థుల దృష్టి

వివరాలు 9లో..





బల్మూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- అచ్చంపేటను ఆగం కానివ్వొద్దు
- దాడులకు భయపడను
- మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే..
- బీఆర్ఎస్ అభ్యర్థి, విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు

12లో..

నల్లమల ప్రాంతంలో హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేటలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే అని తెలుసుకొని ఓటమి భయంతో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఫ్యాక్షన్ దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తాను దాడులకు భయపడే వ్యక్తిని కాదని, ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రకటించారు. ప్రజలు కూడా అభివృద్ధి నిరోధకులు, పెత్తందారుల చేతుల్లో అచ్చంపేటను ఆగం కాకుండా కాపాడుకోవాలన్నారు.

- అచ్చంపేట, నవంబర్ 15

## కాంగ్రెస్ నేతల అసత్య ప్రచారం

- పీయూ విద్యార్థుల మాటున ఫేక్ కరపత్రాల పంపిణీ
- కూలీ డబ్బులు చెల్లించి రంగంలోకి దింపిన హస్తం పార్టీ నేతలు
- బీఆర్ఎస్ నేతల అడ్డగింపుతో వెలుగులోకి..
- ఇరువర్గాల మధ్య తోపులాట

వివరాలు 9లో..



బిజినేపల్లి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

- సాగునీటి కోసం పాదయాత్ర చేశా..
- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవొద్దు
- 19న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

12

## మరోమారు ఆశీర్వదించండి

- కొల్లాపూర్‌ను ప్రగతిపథంలో నడిపిస్తా
- ఐదుసార్లు అవకాశమిస్తే ఏం చేసారో జూపల్లిని నిలదీయండి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

12



పెంట్లవెల్లి ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే బీరం

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



12

వెల్దండ ప్రచారంలో డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు